ప్రజాశక్తి

బుధవారం 1 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ప్రచార మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజారక్షణ భేరి

బస్సు యాత్రను జయప్రదం చేయండి

- 7న జిల్లాకు రాక..
- ప్రచార మెటీరియల్‌ను ఆవిష్కరించిన సిపిఎం నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అసమానతలు లేని అభివద్ధి కోసం జరుగుతున్న సిపిఎం ప్రజా రక్షణ భేరిలో భాగంగా ఈ నెల 7న ప్రకాశం జిల్లాలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని, 15న విజయవాడలో జరిగే బహిరంగ సభకి తరలి రావాలని సిపిఎం జిల్లా కమిటీ నేతలు పిలుపునిచ్చారు. ఒంగోలు సుందరయ్య భవన్‌లో మంగళవారం ప్రజా రక్షణ భేరి ప్రచార మెటీరియల్‌ను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, షేక్ మాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు ఏదో ఒక రకంగా అధికారంలోకి రావాలనే తపన తప్ప ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివద్ధి పట్టడం లేదన్నారు. బటన్ నొక్కడమే అభివద్ధి అని వైసిపి, రాజధాని అమరావతి అభివద్దే రాష్ట్ర అభివద్ధి అని టిడిపి చెబుతున్నాయన్నారు. అసమానతలు లేని అభివద్ధి చేయాలనేది సిపిఎం ప్రధాన డిమాండ్ అని, వెనుకబడిన ప్రకాశం జిల్లాల ప్రత్యేక సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈనెల 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ విజయవాడలో జరుగుతుందని, ఇందుకు ముందుగా రాష్ట్రంలో మూడు బస్సు జాతాలు జరుగుతున్నాయన్నారు. ఒక జాతా కర్నూలు జిల్లా ఆదోనిలో అక్టోబర్ 30న ప్రారంభమైన యాత్ర ఈ నెల 7న ప్రకాశం జిల్లాలోకి వస్తుందని, జిల్లాలో 3 నియోజకవర్గాలు కొండపి, సంతనూతలపాడు, ఒంగోలులో ఈ సందర్భంగా సభలు జరుగుతాయని తెలిపారు. సభలను జయప్రదం చేయాలని కోరారు.

'తెలుగుదేశం'లో జోష్

- చంద్రబాబుకు బెయిల్‌తో టిడిపి కార్యకర్తల సంబరాలు
- రాజమండ్రికి తరలివెళ్లిన ఉమ్మడి జిల్లా నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఒంగోలులో ఓ ఆలయం వద్ద టెంకాయలు కొడుతున్న తెలుగు మహిళలు

తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు మంగళవారం నాడు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో తెలుగుదేశం కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఉదయం బెయిల్ రాగా సాయంత్రం ఆయన రాజమండ్రి జైలు నుంచి విడుదలయ్యారు. ఆయన్ను కలిసేందుకు జిల్లా ముఖ్య నేతలు రాజమండ్రికి చేరుకున్నారు. బయటకు వచ్చాక చంద్రబాబు కాసేపు అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. అరెస్టు రోజు నుంచీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. తన కోసం ఆందోళనలు చేసిన ప్రతి ఒక్కరికీ చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఉదయం నుంచే కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు సంబరాల్లో ఉన్నారు. టపాసులు కాల్చారు. ఒంగోలు పట్టణంలో పార్టీ కార్యకర్తలు పలుచోట్ల బాణా సంచాలు పేల్చారు. గ్రామాల నుంచి పట్టణాల వరకూ పార్టీ శ్రేణులు జోష్‌లో ఉన్నారు. స్వీట్లు పంచుకున్నారు. పార్టీ వర్గాల్లో బెయిల్ రావడంతో హర్షం వ్యక్తమైంది. అందరూ ఉత్సాహంగా ఉన్నారు. నిన్నటివరకూ నిరుత్సాహంగా ఉన్న తెలుగుదేశం కార్యకర్తల్లో ఒక్కసారిగా ఉత్సాహం పెరిగింది. తమ నేత బయటకు వచ్చారనే ఆనందంతో ఉన్నారు. బెయిల్ రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇక తమ ప్రతాపం చూపుతామంటూ హెచ్చరికలు చేసుకుంటున్నారు. వైసిపి నేతల పైనా ఆరోపణలు సంధిస్తున్నారు. ఎన్నికల్లో తేల్చుకుందామనే ప్రతీకార హెచ్చరికలు పెరిగాయి. తెలుగుదేశం నేతల ▶ 2లో

మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

వడ్డే శోభనాద్రీశ్వరరావు ▲ 3లో

మరో ముగ్గురు నిందితుల అరెస్టు

స్పీడ్ పెంచిన సిట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ, తప్పుడు దస్తావేజుల కేసులలో జిల్లా పోలీస్ శాఖ స్పీడ్ పెంచింది. ఈ కేసులో అరెస్టుల పరంపర కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. జిల్లా ఎస్‌పి మలికగర్గ్ ఆదేశాల మేరకు పామూరు సిఐ కె.శ్రీనివాసరావు, సిబ్బంది ఉత్తర బైపాస్ రోడ్డులో నిందితులను అరెస్టు చేశారు. ఒంగోలు మండలం, ముక్తినూతలపాడు గ్రామ శివారులో సర్వే నెంబర్ 163లలోని భూమికి డిమాండ్ పెరిగి అధిక ధర పలకటంతో నిందితులు నకిలీ డెత్ సర్టిఫికెట్స్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్స్, ల్యాండ్ కన్వర్షన్ ప్రొసీడింగ్స్, నకిలీ సర్వే రిపోర్ట్స్‌ను తయారు చేసి సర్వే నెంబర్ 163లో ఒంగోలుకి చెందిన కంటు నారాయణమ్మ భూమి 50 గదులని ఆక్రమించుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం నకిలీ డాక్యుమెంట్స్ సహాయంతో రిజిస్ట్రేషన్ చేశారని వచ్చిన ఫిర్యాదుతో తాలూకా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ▶ 2లో

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడానికి

అధికారులు సన్నద్ధం కావాలి

- మార్చిలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం
- కమిటీ సమావేశంలో కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రానున్న సార్వత్రిక ఎన్నికలను సమర్థంగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. జిల్లాస్థాయి ఎన్నికల నిర్వహణ కమిటీ తొలి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా రంజిత్‌బాషా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ విధానంపై అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చిలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ప్రతి కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నాలుగు నెలల ముందుగానే సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లను నియమించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ ▶ 2లో

మరో ముగ్గురు నిందితుల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు మండలం వలేటివారిపాలెంకి చెందిన గాలం పద్మావతి, ఒంగోలుకి చెందిన స్వర్ణ నాగేంద్రుడు, ఒంగోలు గోపాలనగర్‌కి చెందిన ముంతా సుబ్రమణ్యం, సిట్ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు ఆధికారి, పామూరు సిఐ కె.శ్రీనివాసరావు నిందితులను అరెస్టు చేసి.. రిమాండ్‌కు పంపారు.

అధికారులు సన్నద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు సూచించారు. అదే క్రమంలో నిఘా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, అందులో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. జిల్లా జనాభా 16,80,098 మంది ఉంటే అందులో 12,47,611 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఓటర్లంతా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాలు కల్పించడమే అధికారుల బాధ్యత అని వివరించారు. పోలింగ్ కేంద్రాలలో ప్రాథమిక వసతులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

గతంలో జరిగిన సంఘటనలు, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడం, ప్రభావితం చేసే ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలను ముందస్తుగా గుర్తించాలని ఎన్నికల అధికారి రంజిత్‌బాషా తెలిపారు. తాజాగా ఎన్నికల కమిషన్ నుంచి మార్గదర్శకాలు వచ్చాయన్నారు. గత ఎన్నికల్లో 153 కేసులు నమోదు కాగా, శాంతిభద్రతలపై ప్రత్యేక దష్టి సారించాల్సి ఉందన్నారు. ఎన్నికల నిర్వహణకు మానవవనరులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత ఆర్వోలదేనన్నారు. ఎన్నికల విధులకు అవసరమైన అధికారులు, ఉద్యోగుల జాబితాను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి నియోజక వర్గానికి రెండు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈవీఎం, వివి ప్యాట్స్ తరలింపులు, సంరక్షణ ప్రక్రియకు సంబంధించిన వాహనాల అవసరతపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజలను ప్రభావితం చేస్తూ గత ఎన్నికలలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు పట్టుబడిన ప్రాంతాలను ఆధారం చేసుకుని విశ్లేషణ నివేదికలు సిద్ధం చేయాలన్నారు. గత రెండు ఎన్నికలకు సంబంధించిన దస్త్రాలు లేకుండా బాధ్యతాయుతంగా సమావేశానికి ఎలా హాజరవుతారని చీరాల మండలం తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లపై జిల్లా ఎన్నికల అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొంతమంది తహశీల్దార్‌లైన ఏఈఆర్‌ఓలు 45 నిమిషాలు ఆలస్యంగా సమావేశానికి హాజరవడంతో మీ విధుల పట్ల ఇలానే వ్యవహరిస్తున్నారా.? అంటూ వారిపై మండిపడ్డారు. ఎన్నికలకు సంబంధించిన విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంటికి వెళ్లడమేనని హెచ్చరించారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో విచారణ చేసిన దరఖాస్తుల వివరాలన్నీ సత్వరమే ఎన్నికల వెబ్ సైట్ లో నిక్షిప్తం చేయాలని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులపై గడిచిన పది నెలలో 1,17,516 దరఖాస్తులు రాగా, 62,547 అర్హమైనవిగా గుర్తించామని, మరో 7,736 దరఖాస్తులు తిరస్కరించామన్నారు. మిగిలినవి ఆన్ లైన్ లో పొందుపరచనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా అదనపు ఎస్పీ పి.మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు జి.రవీందర్, పి సరోజిని, హెలా షారోన్, రిటర్నింగ్ అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

‘తెలుగుదేశం’లో జోష్

(మొదటిపేజీ తరువాయి)

స్వరం పెరిగింది. ఇక బెయిల్ నేపథ్యంలో చంద్రబాబు సాయంత్రం విడుదలయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు రాజమండ్రి తరలివెళ్లారు. ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, పార్టీ నేత దామచర్ల జనార్ధన్‌తో పాటు పలువురు నేతలు రాజమండ్రి చేరుకున్నారు. అధినేత చంద్రబాబును కలిశారు. ఇక చంద్రబాబు అరెస్టు అయ్యాక తెలుగుదేశం పార్టీ పలు రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. కొందరు సైకిలు యాత్రలతో నియోజకవర్గాల్లో పర్యటించారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్ని మండలాల్లో సైకిల్ యాత్ర చేపట్టారు. డాక్టర్ స్వామి, ఏలూరి సాంబశివరావు గ్రామాల్లో పాదయాత్రలు నిర్వహించారు. అన్ని నియోజకవర్గాల్లో 52 రోజులుగా వివిధ రూపాల్లో పార్టీ వర్గాలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందోళనల్లో పాల్గొన్న నేతలపై పోలీసులు కేసులు కూడా పెట్టారు. చంద్రబాబు అరెస్టుకు ముందు తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తు కొలిక్కిరాలేదు. ఆయన అరెస్టు తర్వాత రెండు పార్టీలూ ఒక కూటమిగా మారాయి. రెండు పార్టీల నేతలు రెండు రోజుల క్రితం సమావేశమయ్యారు. ఎన్నికల వ్యూహం ఖరారు చేశారు. జనంలోకి వెళ్లి పోరాడాలని నిర్ణయించారు. వైసిపి నేతలకు సవాళ్లు విసిరారు. రెండు పార్టీల మేనిఫెస్టోలతో జనంలోకి వెళ్లాలని నిర్ణయించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. No.: 33/2018
O.S. No.:43/2017

ఆవుల చిన్న ఆదినారాయణ, 57 సం॥లు, S/o. కోటయ్య, హిందు, వ్యవసాయం, R/o. లక్కవరం గ్రామం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా. .... D.Hr / వాది

Vs.,

1. తూము ధనలక్ష్మి, 37 సం॥లు, W/o. లేటు వెంకట రమణారెడ్డి, **2. తూము వెంకటరమణమ్మ,** 61 సం॥లు, M/o. లేటు వెంకటరమణారెడ్డి, **3. తూము లక్ష్మి,** 12 సం॥లు, D/o. లేటు వెంకట రమణారెడ్డి, **4. తూము శశిధర్ రెడ్డి,** 15 సం॥లు, S/o. లేటు వెంకటరమణారెడ్డి 3,4 J.Dr.లు మైనర్లు, రి.బై, వారి తల్లి 1వ J.Dr. తూము ధనలక్ష్మి, All are Hindu, R/o. లక్కవరం గ్రామం, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా. .... J.Drs / ప్రతివాదులు

పై డిక్రీ బాకీ మరియు ఖర్చులు వసూలు నిమిత్తం J.Dr.లు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది.16-11-2023** న ఉదయం గం. 10.30 ని॥ల నుండి పై కోర్టులో వేలము వేయ బడును. సదరు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ (పూర్వం మార్కాపురం), దరిశి సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తాళ్ళూరు మండలం, లక్కవరం గ్రామంలోని **సర్వే నెంబరు 195/1, విస్తీర్ణం య. 0-93 సెంట్లు** గల భూమికి **హద్దులు. తూర్పు :** లోకిరెడ్డి రామకోటరెడ్డి మరియు వగైరాల భూమి. **దక్షిణం :** రోడ్డు, **పడమర :**స్మశానం, **ఉత్తరం :** లోకిరెడ్డి రామకోటరెడ్డి మరియు వగైరా భూమి.

D.Hr విలువ : రూ.3,00,000/-
అమీనా విలువ : రూ.20,00,000/-
మార్కెట్ విలువ : రూ.2,04,600/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వేలం తేది : 16-11-2023
పర్దర్ హియరింగ్ తేది : 22-11-2023

ఇట్లు
గువ్వల శ్రీనివాసులరెడ్డి
D.Hr తరుపు న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా.

దరిశి,
తేది : 01-11-2023

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు ఉపయోగించుకోవాలని వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి తెలిపారు. మార్కెట్ యార్డులోని వైఎస్ఆర్ క్లినిక్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేదుకే జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ సురేఖ వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నాయకులు మిల్లర్ బుజ్జి, హరీష్, రమణారెడ్డి, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణ, విఆర్ఒ మహేష్, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:151/2022

వెన్నపూస శేషమ్మ ... వాది

వర్సెస్

అల్లం ఆదెయ్య అలియాస్ అల్లం రాజు
పెద్ద అదెయ్య ... ప్రతివాది

టు,
అల్లం ఆదెయ్య అలియాస్ అల్లం రాజు
పెద్ద అదెయ్య తండ్రి బాలయ్య అలియాస్ పెద్ద బాలయ్య, ఈగలపాడు గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబర్ గల దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్ని మార్లు కోర్టు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున మీకు కోర్టు సమన్లు జారీ నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆదేశముల మేరకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. పై దావా యొక్క తదుపరి వాయిదా తేది :07-11-2023 ఉన్నందున ఆరోజు ఉదయం గం 10:30 ని..కు పై కోర్టులో నీవు స్వయంగా గాని, మీ లాయర్ గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :07-11-2023 ఇట్లు

వరికూటి నాగరాజు,
గజ్జ అనిల్‌బాబు,
ఉప్పు శ్రీహర్ష చక్రవర్తి,
వాది తరపు న్యాయవాదులు,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : **8985563337**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 160/2023

మేడం చంద్రశేఖరరెడ్డి ..వాది

యెదరి

ముత్యాల తిరుమలరెడ్డి ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

ముత్యాల తిరుమల రెడ్డి తండ్రి తిరుమలరెడ్డి,
EX ARMY, భవాని నగర్,
కొమరోలు టౌన్, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 02-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 02-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 02-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 161/2023

వెన్నం ప్రసాదరెడ్డి ..వాది

యెదరి

ముత్యాల తిరుమలరెడ్డి ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

ముత్యాల తిరుమల రెడ్డి తండ్రి తిరుమల రెడ్డి,
EX ARMY, భవాని నగర్,
కొమరోలు టౌన్, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 02-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 02-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 02-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.565/2022
I.A.No.733/2017
O.S.No.48/2015

గాధంశెట్టి వెంకట ప్రసాదరావు - పిటిషనర్స్

Vs

గొస్టు వెంకట సుబ్బారావు (Died)
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4. **గొస్టు సురేష్,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R5.**గొస్టు శ్రీనివాసరావు,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R7.**పి.శైలజ,** భర్త **వెంకట సుబ్బారావు,** తండ్రి లేట్ **గొస్టు వెంకట సుబ్బారావు,** R4, R5, R7 R/o రాచూరివారి వీధి, పామూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై నెంబరు పిటిషన్‌లో పరిహారం కోరి మీ మీద పిటిషనర్స్, పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నోటీసు పంపించి ననూ జారీ కానందువలన ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే02-11-2023 దిన** వాయిదా వేసియున్నారు. కావున పై తేదీ యందు **ఉదయం గం॥ 10-30 నిమిషములకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ,లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ నందు మీరు హాజరుకానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: 02-11-2023

//పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్స్
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:159/2023

మేడం నారాయణరెడ్డి ..వాది

యెదరి

ముత్యాల తిరుమలరెడ్డి ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

ముత్యాల తిరుమల రెడ్డి తండ్రి తిరుమలరెడ్డి,
EX ARMY, భవాని నగర్,
కొమరోలు టౌన్, కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 02-11-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 02-11-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 02-11-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

‘యూనిటీ రన్’

ప్రజాశక్తి-కనిగిరి

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని కనిగిరి పట్టణంలో యూనిటీ రన్ కార్యక్రమాన్ని కనిగిరి ఇన్‌ఛార్జి ఎస్ఐ మాధవరావు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా క్షేమమే లక్ష్యంగా విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ప్రాణాలు అర్పించేందుకు వెనుకాడరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.563/2022
I.A.No.733/2017
O.S.No.48/2015

గాధంశెట్టి వెంకట ప్రసాదరావు - పిటిషనర్స్

Vs

గొస్టు వెంకట సుబ్బారావు (Died)
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4. **గొస్టు సురేష్,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R5.**గొస్టు శ్రీనివాసరావు,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R7.**పి.శైలజ,** భర్త **వెంకట సుబ్బారావు,** తండ్రి లేట్ **గొస్టు వెంకట సుబ్బారావు,** R4, R5, R7 R/o రాచూరివారి వీధి, పామూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై నెంబరు పిటిషన్‌లో పరిహారం కోరి మీ మీద పిటిషనర్స్, పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నోటీసు పంపించి ననూ జారీ కానందువలన ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే02-11-2023** దిన వాయిదా వేసియున్నారు. కావున పై తేదీ యందు **ఉదయం గం॥ 10-30 నిమిషములకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ,లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ నందు మీరు హాజరుకానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: 02-11-2023

//పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్స్
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No.564/2022
I.A.No.733/2017
O.S.No.48/2015

గాధంశెట్టి వెంకట ప్రసాదరావు - పిటిషనర్స్

Vs

గొస్టు వెంకట సుబ్బారావు (Died)
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,
R4. **గొస్టు సురేష్,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R5.**గొస్టు శ్రీనివాసరావు,** తండ్రి లేట్ **వెంకట సుబ్బారావు,**
R7.**పి.శైలజ,** భర్త **వెంకట సుబ్బారావు,** తండ్రి లేట్ **గొస్టు వెంకట సుబ్బారావు,** R4, R5, R7 R/o రాచూరివారి వీధి, పామూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా,

పై నెంబరు పిటిషన్‌లో పరిహారం కోరి మీ మీద పిటిషనర్స్, పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నోటీసు పంపించి ననూ జారీ కానందువలన ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తే02-11-2023** దిన వాయిదా వేసియున్నారు. కావున పై తేదీ యందు **ఉదయం గం॥ 10-30 నిమిషములకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని స్వయంగా గానీ,లాయర్ ద్వారా గానీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ నందు మీరు హాజరుకానియెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: 02-11-2023

//పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్స్
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

- 27, 28 తేదీల్లో విజయవాడలో మహాధర్నా
- 6న న్యూస్ క్లిక్ ఎఫ్ఆర్ఐ కాపీల దహనం
- విశాఖ ఉక్కు పరిరక్షణకు కృషి
- ఎస్కెఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్వహించే మహాధర్నాకు వేలాది మంది రైతులు, కార్మికులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ట్రేడ్ యూనియన్ల జెఎసి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో కొత్తగా వ్యవసాయ భూములను కొనుగోలు చేసిన దాఖలాలు లేవన్నారు. రైతుల సంతానం ఉద్యోగాల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా పొలాలను కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇందుకు ప్రధాన కారణం రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వాలు కల్పించకపోవడమేనని ధ్వజమెత్తారు. కొన్ని సంస్థలు నిర్వహించిన సర్వేలలో పండించిన పంటలకు 38 శాతం తక్కువ ధరలు అందించడంతో రైతులు నష్టపోతున్నారని తేల్చారన్నారు. దేశంలో రైతాంగ ఆత్మహత్యలు నివారించేందుకు, వ్యవసాయం లాభసాటి రంగంగా మార్చేందుకు స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధరల కోసం ఢిల్లీలో అన్నదాతలు 13 నెలల పాటు నిర్వహించిన ధర్నాకు దిగొచ్చిన మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని, వాటికి చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. కోవిడ్ సమయంలో గౌతమ్ అదాని కార్యాలయంలో తయారు చేసిన విద్యుత్ సవరణ చట్టంతో కేవలం కార్పొరేట్ వ్యక్తులు మాత్రమే లాభం పొందుతాయన్నారు. నూతన విద్యుత్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా 44 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఎస్కెఎం రాష్ట్ర నాయకులు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.కేశవరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రసారం చేసిన న్యూస్ క్లిక్ సంస్థపై దాడులు చేయటం, జర్నలిస్టులను అరెస్టు చేయటం దారుణమన్నారు. వీటిని ఖండిస్తూ ఈనెల 6న న్యూస్ క్లిక్ ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై నిరసనలు తెలపాలన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో ఉక్కు పరిశ్రమలు ప్రభుత్వ రంగంలో ఉండాలని, రాష్ట్రంలోని విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే విధంగా అడుగులు వేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వైఖరిపై ధ్వజమెత్తారు. కందుకూరు మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్ మాట్లాడుతూ రైతాంగం కోసం జరిగే ప్రతి ఉద్యమంలోనూ తర్వాత సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఎఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్. సాయి, ఎఐకెఎస్‌సిసి జిల్లా ప్రధాన కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు బి.సంధ్య, రైతులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల్ని గుర్తించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యురాలు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి -శింగరాయకొండ

విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. జరుగుమండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత వావిలేటిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం సందర్శించి పిల్లలకు వండిన ఆహారాన్ని పరిశీలించారు. బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు.అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. బడి మానేసిన పిల్లలను గుర్తించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు సలహాలు

మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

ఇచ్చారు. అనంతరం జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నారు. అనంతరం చిర్రికురపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ డోలా శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు మర్రి శీనివాసులు, వివి. రమణయ్య,న్యాయ సేవా సహాయకుడు పంతగాని వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సభ్యులు సామ్యూల్ రాజ్ పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణానికి రూ.8.30 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-కొండపి

మండల కేంద్రమైన మర్రిపూడి బస్టాండ్ సెంటర్ నుంచి పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి కొండ వరకూ తారు రోడ్డు నిర్మాణానికి రూ.8.30 కోట్ల నిధులు మంజూరైనట్లు మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి తెలిపారు. మర్రిపూడిలోతారు రోడ్డు నిర్మాణానికి నిదులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎంపిపి వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు.. ఎంపిపి మాట్లాడుతూ మర్రిపూడి నుంచి కొండ వరకు అక్కడ నుంచి ఎస్‌టిరాజుపాలెం వరకూ రూ.8.30 కోట్లతో 10.5 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో అనేక సంవత్సరాల కల నెరవేరిందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల మాజీ అధ్యక్షుడు బొదా రమణారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, మర్రిపూడి సొసైటీ చైర్మన్ బివి.భాస్కర్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య ముదిరాజ్, అలికేపల్లి కోటేశ్వరరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, వై శ్రీను, ఈదుమూడి రవి ప్రసాద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేందుకు బిజెపి కుట్ర

సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కృష్ణా జలాల పంపిణీ పేరుతో తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టి త్వరలో జరగనున్న తెలంగాణా రాష్ట్ర ఎన్నికలలో లబ్ధిపొందేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ విమర్శించారు. స్థానిక పూలసుబ్బయ్య శాంతిభవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్ణ జలాల పున్నపంపిణీ పేరుతో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 4న ఢిల్లీలో ఆకస్మికంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి బ్రిజేష్ కుమార్ కమిటీకి తిరిగి అప్పజెపుతూ నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 811 టిఎంసిల కృష్ణా జలాలను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసిలు, తెలంగాణాకు 299 టిఎంసిలు కేటాయించినట్లు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణా రాష్ట్రాలకు కలిపి కొత్త ట్రిబ్యునల్ వేయాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఎన్నికల దష్టిలో ఉంచుకొని తెలుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలు మరింత జఠిలం చేసేందుకు

మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ

తిరిగి బ్రిజేష్ కుమార్ కమిటీకి అప్పజెప్పడం అర్ధరహితమన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై సమగ్రంగా చర్చించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 3న మార్కాపురంలోని పూలసుబ్బయ్య శాంతిభవన్ వద్ద రైతులతో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గకార్యదర్శి అందే నాసరయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి షేక్ కాశిం, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏలూరి వెంకట రెడ్డి పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -చిన్నగంజాం

పేకాట శిబిరంపై మంగళవారం దాడులు నిరహించి ఏడుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ కె.సురేష్ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.36, 350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పాకల విద్యార్థి

ప్రజాశక్తి -శింగరాయకొండ

రవివర్మ

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పాకల పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.వి.ఎస్ ప్రసాద్ తెలిపారు. అండర్- 14 స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు డి.రవివర్మ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బొద్దికూరుపాడులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రవివర్మ పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 9 నుంచి 11 వరకూ మన్యం జిల్లా అరకులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో రవివర్మ పాల్గొనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి.హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా రవివర్మను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు, గ్రామస్తులు అభినందించారు.

ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఇందిరా గాంధీకి నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

దివంగత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల సుబ్బారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సూది నాగేశ్వరరావు, మంచా వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటరావు,శీలం శ్రీను,ఎస్‌కె.కాలేషా తదితరులు పాల్గొన్నారు. **ఒంగోలు సబర్బన్ :** ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలు తూర్పు బజారులో దివగంత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల శ్రీనివాసరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండల పరిధిలోని ముండ్లపాడు, విబైలు గ్రామాల్లో సాగు చేసిన పసుపు, మిరప, జామ పంటలను ఉద్యానవన శాఖ అధికారి కుసుమ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెగుళ్ల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. విబైలులో పసుపు, మిరప పంటలను పరిశీలించారు. పసుపులో ఆకుమచ్చ తెగులు, దుంపకుళ్లు తెగులు వల్ల పంట దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బియో ట్రాప్, దుంప కుళ్లుకు కాపర్ ఆక్సీ క్లోరైడ్‌ను పిచికారీ చేయాలన్నారు. తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సిబ్బంది వెంకటరెడ్డి, ఎంపిఇఒ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ప్రజా రక్షణభేరి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ బేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామంలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 8న భట్టిప్రోలుకు విచ్చేస్తుందని తెలిపారు. యాత్రను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. నవంబర్ 14న విజయవాడలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేపట్టడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజా సమస్యలను ప్రక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలతో కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రజా రక్షణభేరి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, మనోజ్ ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నేత కృష్ణమోహన్

పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి జన్మదిన సందర్భంగా పేదలకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉంటుందని రోటరీ ప్రెసిడెంట్, కార్యదర్శి రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అడ్డగడ మల్లికార్జున ఆర్థిక సహకారంతో హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టికాహారం, పండ్లు, బ్రెడ్డు, జ్యూస్లు గర్భిణీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరరావు, పుల్లెల సుబ్రహ్మణ్యం, డాక్టర్ విజయ కుమార్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు పాల్గొన్నారు.


వర్క్‌షాపులో పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులు

హెలికల్ ఇన్సైట్ వర్క్ షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో హెలికల్ ఇన్సైట్ పై వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్వి రమణమూర్తి మంగళవారం తెలిపారు. హెలికల్ ఇన్సైట్ అనేది బిజినెస్ ఇంటలిజెన్స్ ఫ్రేమ్ వర్క్ టూల్ అని అన్నారు. వివిధ కంపెనీలు తమ వద్ద నున్న డాటాను విశ్లేషిస్తుంది. రిపోర్టులు, డాష్ బోర్డులను తయారు చేస్తామని అన్నారు. డేటా సైన్స్ విభాగము బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థులకు వర్క్ షాపును నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణు గోపాలరావు తెలిపారు. ఇండియన్ సర్వర్స్ సహకారంతో నిర్వహించినట్లు డేటా సైన్స్ విభాగాధిపతి కె సుబ్బారావు తెలిపారు. ఇండియన్ సర్వర్స్‌కు చెందిన సాయి సతీష్ డేటా సైన్స్ విద్యార్థులకు వర్క్ షాపులో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

పారిశుద్య పనులు పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

పారిశుధ్యం పట్ల శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - చిన్నగంజాం

గ్రామాల్లో పారిశుధ్యం పట్ల శ్రద్ధ చూపాలని ఎంపీడీఓ కె స్వరూపరాణి అన్నారు. మండలంలోని గొనసపూడి గ్రామంలో శానిటేషన్ స్వామి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, త్రాగునీరు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వేణుగోపాల్ ఉన్నారు.

ఎంపీడీఓకు డిఎల్‌డిఓగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న బి శ్రీనివాసరావు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిగా పదోన్నతి పొందారు. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో ప్రోగ్రాం మేనేజర్ ఎస్ఆర్డిఎస్‌గా పదోన్నతి పొందారు. గత 4ఏళ్లుగా ఎంపీడీఓగా విధులు నిర్వహించిన తనకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతి పొందిన ఎంపీడీఓ శ్రీనివాసరావును అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

బి శ్రీనివాసరావు

రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ఈనెల 8న జరిగే కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య కోరారు. పిట్లలవాని పాలెం మండలంలో విద్యా సంస్థల్లో ఆయన మంగళవారం పర్యటించి విద్యార్థులతో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టినప్పటి నుండి దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెట్టడమే పరిపాలనగా సాగుతుందని అన్నారు. పరిశ్రమలను స్థాపించి ఉద్యోగాలు ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అమ్మడానికి ప్రయత్నం చేస్తే విద్యార్థులు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఆనాడు ఎంతో మంది విద్యార్థులు సైతం తమ ప్రాణాలను త్యాగం చేసి స్టీల్ ప్లాంట్ స్థాపనకు కృషి చేశారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కేంద్రానికి దాసోహంగా పని చేస్తుందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కట్టుబడి ఉన్నామని చెబుతూ స్టీల్ ప్లాంట్ సాధనకై పోరాటాలు చేసే వారిపై నిర్బంధాలు విధించడం రాష్ట్ర ప్రభుత్వ కపట ధోరణి అవలంబిస్తోందని అన్నారు. ప్రభుత్వం వైఖరి మార్చుకుని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆర్య

కేక్ కట్ చేస్తున్న వైసిపి అధ్యక్షులు బాబ్జి, చైర్మన్ జంజనం

బలరాం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్లో వైసిపి నేతలు కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. హైదరాబాదులో ఉన్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కౌన్సిలర్లు బత్తుల అనిల్, కీర్తి వెంకట్రావు, గుంటూరు ప్రభాకరరావు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కటింగ్ చేయించి జన్మదిన వేడుకలను జరిపారు. ఆయా కార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, వైసిపి మండలం అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వైసిపి వేటపాలెం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్బికె చైర్మన్లు కావూరి రమణ రెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్ పాల్గొన్నారు.

వాయిదా పడ్డ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సాధారణంగా పంచాయతీలో విపత్తులు, వరదలు వంటి పలు రకాల అత్యవసర సమయాలలో పాలకవర్గ అత్యవసర సమావేశాలు జరుగుతూ ఉంటాయి. కానీ భట్టిప్రోలులో అందుకు భిన్నంగా కొన్ని రకాల బిల్లు మార్పుకునేందుకు మంగళవారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాలకవర్గ సభ్యులకు సమావేశ పత్రాలను సోమవారం అందజేశారు. ఎజెండాలోని అంశాలు ఇష్టపడని కొందరు పాలకవర్గ సభ్యులు సమావేశానికి రాకపోవడంతో సమావేశం నిలిచిపోయింది. 2022-23వ ఏడాదికి పంచాయతీలో వినియోగించిన బ్లీచింగ్, సున్నం సరఫరా చేసిన శాన్వి ఎంటర్‌ప్రైజెస్‌కు ఇవ్వవలసిన బిల్లులను మంజూరు చేసేందుకు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన సాధారణ సమావేశంలోనే ఈ బిల్లును ప్రవేశపెట్టగా తగిన రసీదులు, రికార్డులు లేకపోవడంతో అప్పట్లో సభ్యులు తిరస్కరించారు. గతంలో ఇదే సంస్థ బిల్లులు లేకుండా సొమ్ము చేసుకున్న సందర్భాలు ఉండటంతో ప్రస్తుతం చూపిస్తున్న బిల్లులు, రికార్డులు సరైనవి కావని, ఎప్పుడో సరఫరా చేసినట్లుగా చూపిస్తున్న వాటికి నేడేవిధంగా బిల్లులు చెల్లిస్తారంటూ కొందరు పాలకవర్గ సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. బ్లీచింగ్, సున్నం సరఫరాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్నారు. దీనిని పరిశీలించి, విచారించాలని కొందరు పాలకవర్గ సభ్యులు ఆధారాలతో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. శాన్వి ఎంటర్‌ప్రైజెస్‌కు రు.5.88లక్షలు చెల్లించాల్సి ఉండగా దీనికి జిఎస్టితో కలిపి రూ.14లక్షలకు తీర్మానించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం పట్ల పాలకవర్గ సభ్యులందరూ వ్యతిరేకించినట్లు సమాచారం.

మూడేళ్లుగా స్వీపర్లకు అందని అలవెన్సులు

పంచాయతీలో పనిచేస్తున్న 32మంది పారిశుద్య కార్మికులకు గత మూడేళ్లుగా అందాల్సిన అలవెన్సులు నేటికీ అందించలేదు. దీనిపట్ల పలువురు విస్మయ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారిశుద్య కార్మికులకు ప్రతి నెల కొబ్బరి నూనె, సబ్బులు, శానిటైజర్, మాస్కులు వంటి వస్తువులతో పాటు యూనిఫామ్ కూడా అందించాల్సి ఉంది. కానీ ప్రస్తుత పాలకవర్గం అధికారం చేపట్టిన మొదట్లో ఒకసారి మాత్రమే వీటిని సమకూర్చి తర్వాత వదిలేశారు. అదే మన అడిగితే అదుగో ఇస్తాం అటు కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ పారిశుద్య కార్మికులకు అందాల్సిన యూనిఫామ్ తో పాటు వివిధ రకాల అలవెన్సులు తక్షణమే అందజేయాలని కోరుచున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్య కార్మికులకు అందాల్సినవి ఈనెల వేతనంతో పాటు అందించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో వీటిని సరఫరా చేస్తామని అన్నారు. కోరం లేక సమావేశం నిలిచినట్లు తెలిపారు.

అమృత కలశ యాత్ర చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులతో అమృత కలశ యాత్ర

ప్రజాశక్తి - రేపల్లె

దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకుంటూ యువత తమ వంతు సేవ చేయాలని పట్టణంలోని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ సాజిద్ భాషా అన్నారు. భారత ప్రభుత్వ క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, గుంటూరు నెహ్రూ యువకేంద్ర, అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మేరీ మట్టి, మేరే దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా బ్లాక్ స్థాయి అమృత కలశ యాత్ర నిర్వహించారు. పంచ్ ప్రాణ ప్రతిజ్ఞను రాచాబత్తుని కాలేశ్వరరావు నిర్వహించారు. బియ్యం, మట్టిని సేకరించి ఢిల్లీలో ఉన్న కర్తవ్యపథ్‌లో సమర్పించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ కిరణ్కుమార్ దేవిరెడ్డి తెలిపారు. అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సయ్యద్ తాహేర్ అహ్మద్ మాట్లాడుతూ కన్నతల్లిని, మాతృభూమిని మరువకూడదని అన్నారు. ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులచే అమృత కలశ యాత్ర నినాదాలు చేయిస్తూ ర్యాలీని నిర్వహించారు.

ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్ బి స్రవంతి, డాక్టర్ బి సురేష్ బాబు, డాక్టర్ కె సాయి నిహారిక, డాక్టర్ ఎం పెద్ద కాశిరెడ్డి, డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు నిర్వహించారు. 414మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ వి ప్రద్యుమ్న కుమార్, ఈఓఆర్డి రామకృష్ణ, సర్పంచ్ కె చిన్నయ్య, ఉపసర్పంచ్ వి బ్రహ్మారెడ్డి, ఎంఈఓ వెంకట్రామయ్య, కార్యదర్శి హరిప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో డిఎం అండ్ హెచ్ఓ విజయమ్మ

మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

నేటి నుంచి

అన్న క్యాంటీన్ పునఃప్రారంభం

టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

చంద్రబాబు అరెస్టు రోజు నుంచి మూసి వేసిన అన్న క్యాంటిన్‌ను బుధవారం నుంచి పునఃప్రారంభం అవుతుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలైన సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలో టిడిపి శ్రేణులు మంగళవారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అమరావతి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు విడుదల కావాలని మద్దతు తెలుపుతూ నిరసనలు తెలియజేసిన టిడిపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, ఎదురుచూపులు ఫలించి చంద్రబాబు విడుదలయ్యారన్నారు. ఓటమి భయంతో ఓట్ల తొలగింపుకు వైసిపి ప్రభుత్వం కుట్ర పన్నిందని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా ఏమీ చేయలేరని అన్నారు. దుర్మార్గపు పాలన అంతమొందించేలా, ఆంధ్రప్రదేశ్‌కు పట్టిన గ్రహణం వీడేలా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా టిడిపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలన్నారు. కనిగిరి ప్రజల కష్టాలు తీరాలన్నా, కనిగిరి అభివృద్ధి చెందాలన్నా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, వివిఆర్ మనోహరరావు, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీలో సమస్యలు పరిష్కరించాలని..

కౌన్సిల్ సమావేశం ముట్టడి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో గల సుందరయ్య కాలనీలో సమస్యలు తిష్ట వేశాయి. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రహదారుల నిర్మాణం చేపట్టలేదు. గత కొన్నేళ్లుగా చేస్తాం... చూస్తాం... అంటూ పాలకులు తప్పుకుంటున్నారు. ఆ కాలనీ వాసులు అక్కడి సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ముట్టడించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షతన శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సమావేశం ఓ వైపు జరుగుతుండగా కౌన్సిల్ హాలు ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ముట్టడించారు. పెద్ద ఎత్తున నినాదాలతో కౌన్సిల్ హాలు దద్దరిల్లింది. దీంతో చైర్మన్ చిర్లంచెర్ల బయటకు వచ్చారు. కాలనీ ప్రజలు సమస్యలపై ఆయనను నిలదీశారు. మున్సిపల్ పాలకపక్షం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా తమ వార్డులో సమస్యలు అలాగే ఉన్నాయన్నారు.

కౌన్సిల్ సమావేశాన్ని సమావేశాన్ని ముట్టడించిన సిపిఎం నాయకులు, సుందరయ్య కాలనీవాసులు

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. తాము ఖచ్చితమైనా హామీ ఇస్తేనే కదులుతామని చైర్మన్ చిర్లంచెర్లను కదలనీయకుండా బైఠాయించారు. రెండు నెలల వ్యవధిలో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినా వినలేదు. ప్రతిసారీ ఇలాగే వాయిదా వేస్తున్నారన్నారు. వారంలో ఖచ్చితంగా తాగునీటి బోర్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వీధుల్లో పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేస్తాన్నారు. మట్టితో రహదారులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ అమలు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో తమ వార్డులో అడుగు పెట్టనీయబోమని హెచ్చరించారు. ఆందోళనకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, నాయకులు డికెఎం రఫి, పి.రూబెన్‌లు నాయకత్వం వహించారు.

రాయవరంలో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి-మార్కాపురం

టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బెయిల్‌పై విడుదల కావడంతో ఆ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు. మార్కాపురం మండలంలోని రాయవరంలో ఆ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ మంగళవారం రాత్రి నిర్వహించారు. జాతీయ రహదారి 565పై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో టిడిపి టిడిపి మండల ఉపాధ్యక్షుడు దేవండ్ల వెంకటేశ్వర్లు, రనాయకులు కాకర్ల శ్రీనివాసులు, దొంతా క్రిష్ణ, కంచర్ల రవి పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు

స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

ప్రజాశక్తి-ఒంగోలు

ఎస్‌జిఎఫ్‌టి స్కేటింగ్ ఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు నవంబర్‌లో కాకినాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. 11 ఏళ్ల వయస్సు విభాగంలో బి.ఐ.శాన్వి, ఎన్.చంద్రనయన, బి.త్రిహాసిని, బి.మోక్షితశ్రీ, 14 ఏళ్ల వయస్సు విభాగంలో విఘ్నేష్, సాయికృష్ణ, 17 ఏళ్ల వయస్సు విభాగంలో పి.అరుణ్‌కుమార్ పతకాలు సాధించారు. క్రీడాకారులను నిర్వాహకులు ఆదిత్య, లతీష్, పవన్ అభినందించారు.

నెల రోజుల పాటు ఉచిత వైద్యసేవలు

శ్రీరామ్ సూపర్‌స్పెషాలిటీ డాక్టర్ చాపల వంశీకృష్ణ

డాక్టర్ వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు

స్థానిక గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో నవంబర్ 1 నుండి 30 వరకు ఊపిరితిత్తులు, చిన్నపిల్లలు మరియు దంత వైద్యవిభాగాలలో నెల రోజుల పాటు అనుభవజ్ఞులైన సీనియర్ స్పెషలిస్ట్ వైద్య నిపుణులతో ఉచిత వైద్యసేవలు అందించనున్నట్లు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఉచితంగా పరీక్షించి.. తగిన సలహాలు, సూచనలు, వైద్యసేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఓపీ ఉచితంగా చూస్తారని, రాయితీపై పరీక్షలు చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 8184828282 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రిఫరల్ కేసులను ఎంసిహెచ్‌కు పంపండి

మెడికల్ ఆఫీసర్ వెంకట్రావు

ప్రజాశక్తి-ఒంగోలు

కాన్పుల రిఫరల్ కేసులను ఒంగోలులోని మాతాశిశువైద్యశాలకు పంపాలని ఎంసిహెచ్ మెడికల్ ఆఫీసర్ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని జిల్లా వైద్యశాఖాధికారి కార్యాలయంలో ఒంగోలు, కనిగిరి డివిజన్ల వైద్యుల సమావేశాలు మంగళవారం వేర్వేరు సమయాల్లో నిర్వహించారు. ఈ సమావేశాల్లో వెంకట్రావు మాట్లాడుతూ మాతా శిశువైద్యశాలలో ప్రత్యేకతల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ వెంకట్రావు

ఆరోగ్యశ్రీ అమలులో

ఆదర్శంగా నిలిపేందుకు కృషి

ఆరోగ్యశ్రీ స్పెషలాఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు

ప్రజాశక్తి-ఒంగోలు

ఆరోగ్య శ్రీ పథకాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు కషి చేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. తాను బాధ్యతలు చేపట్టిన గత ఏడాది డిసెంబర్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ ఆరోగ్య శ్రీ పథకం వర్తించే ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శిస్తున్నట్లు తెలిపారు. పేదలకు కార్పోరేట్ స్థాయి అత్యవసర వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ పనితీరును నిత్యం పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వత్తిరీత్యా వైద్యునిగా ఉన్న తనకు ఒంగోలులో ఆసుపత్రి ఉందని, తనను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిన అనంతరం ప్రాక్టీస్‌ను పక్కన పెట్టానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా అత్యవసర వైద్యసేవలకు సంబంధించి నేరుగా రోగులతో మాట్లాడి.. తక్షణం వైద్యం అందేలా ప్రత్యేక వైద్య నిపుణులతో చర్చించి తగు పరిష్కారం చూపుతున్నానన్నారు.

అందుబాటులో థ్రాంబోలిసిస్..

కోవిడ్ అనంతరం ఎక్కువ మంది గుండెపోటుకు గురవుతున్నారని, తక్షణ వైద్యసేవలు అందటంలో జాప్యం జరుగుతున్న కారణంగా ఎక్కువ మంది మత్యువాత పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణం ప్రమాదం నుంచి బయటపడేందుకు "థ్రాంబోలిసిస్" ఇంజక్షన్‌ను అందుబాటులో ఉండేవిధంగా చొరవ చూపినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఇంజక్షన్ లభ్యమయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు పేర్కొన్నారు.

వైఎస్ఆర్ స్ఫూర్తితో..

ఉస్మానియా మెడికల్ కాలేజ్‌లో చదివే రోజుల్లోనే డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిని చూసి.. రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యానని చెప్పారు. ఆయన పాదయాత్ర చేపట్టిన చేవెళ్లలోనే తాను తొలుత క్లినిక్ ప్రారంభించానన్నారు. కాంగ్రెస్ రాజకీయాల పట్ల, అనంతరం వైసిపి రాజకీయాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. వైయస్ రాజశేఖర రెడ్డి పాదయాత్రలో, తర్వాత ఓదార్పు యాత్రలో, షర్మిల పాదయాత్రలో పాల్గొన్నట్లు గుర్తుచేశారు. 2013లో ఉత్తరాఖండ్‌లో వరదలు సంభవించినప్పుడు డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ కేర్ ట్రస్ట్ నుంచి డాక్టర్ అశోక్‌బాబు నాయకత్వంలో బందం హెల్త్ క్యాంపు నిర్వహించిందన్నారు. 2500 మంది ప్రాణాలను కాపాడేందుకు తీవ్రంగా కషి చేశామన్నారు. ఈ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డు ప్రకటించిందన్నారు. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ద్వారా అశోక్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. 2013 నుంచి వైసిపి రాజకీయాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. 2014 ఎన్నికలలో సంతనూతలపాడు సీటు కోసం ప్రయత్నం చేశానని, సీటు దక్కకపోయినా ఆ ఎన్నికల్లో, 2019 ఎన్నికలలో వైసిపి పక్షాన విస్తతంగా ప్రచారం చేశానని చెప్పారు. సేవలు గుర్తించి అధిష్ఠానం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హెూదా ఇచ్చిందన్నారు.

యాదాల అశోక్‌బాబు

జడ్‌పిటిసిగా సతీమణి రత్నభారతి..

గత స్థానికసంస్థల ఎన్నికలలో నాగులుప్పలపాడు జడ్‌పిటిసిగా తన సతీమణి డాక్టర్ రత్నభారతిని అధిష్ఠానం ప్రతిపాదించిందని, ఈ ఎన్నికల్లో ఆమె ఏకగ్రీవంగా గెలుపొందిందని అశోక్ గుర్తుచేశారు.

ముఖ్యమంత్రి జగన్ అభినందనలు..

ఆరోగ్యశ్రీ పథకం అమలు గురించి అశోక్‌బాబు చేపట్టిన ప్రచారం, జగనన్న ఆరోగ్య సురక్ష అమలు వంటి అంశంలో ఈయన చూపుతున్న చొరవ తదితర అంశాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ఆయనకు అభినందనలు తెలిపారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి

ప్రజాశక్తి - బాపట్ల

భారత దేశ ఏకీకరణకు కృషి చేసిన వారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అగ్ర గణ్యులని స్థానిక పటేల్ నగర్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి వెలగా శివరామయ్య అన్నారు. పటేల్ 148వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దినోత్సవాన్ని ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో పటేల్ నగర్‌లో మంగళవారం నిర్వహించారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. తొలి ఉప ప్రధానిగా ఆయన అమూల్యమైన సేవలను అందించారని అన్నారు. దేశం కోసం నిరుపమానమైన త్యాగం చేశారని అన్నారు. గాంధీజీ పిలుపుతో న్యాయవాద వృత్తిని వదిలి స్వాతంత్ర్య ఉధ్యమంలో పనిచేశారని అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో ఫోరమ్ కార్యదర్శి పిసి సాయిబాబు, పటేల్ నగర్ పోస్ట్ మాస్టర్ రాంబాబు, పటేల్ నగర్ పాఠశాల హెచ్‌ఎం ఐ సునీత, ఉపాధ్యాయులు లక్ష్మీ సుజాత, సాంబయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు : భారత తొలి మాజీ ఉప ప్రధాని, హోం

బాపట్లలో పటేల్‌కు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

ఇందిరాగాంధి, పటేల్‌కు నివాళి అర్పిస్తున్న బట్టిప్రోలు ఎంపిపి

మంత్రి, కుల మతాలకతీతంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పనిచేశారని ఎంపీపీ డివి లంజకుమారి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అర్పించారు. అలాగే మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్తు ఏఒ జలజ, ఈఒపీఆర్డి ఊహారాణి, ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్, ఎంఆర్ఐ శివరామకృష్ణ, ఏటీఎం శ్రీమన్నారాయణ, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్మన్ గుమ్మడి సాంబశివరావు, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక శాఖ గ్రంథాలయం నందు స్వాతంత్ర సమరయోధులు, ఉక్కుమనిషి, భారత తొలి హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పటేల్ సేవలను వక్తలు కొనియాడారు. గ్రంథ పాలకులు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు.

నిజాంపట్నం : సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదర్శనీయులని ఎంపీడీఒ ఎన్ నాగలక్ష్మి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కాంతమ్మ, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

చీరాల : దేశ తొలి హోమం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వర్ధంతిని స్థానిక శాఖా గ్రంధాలయంంలో మంగళవారం నిర్వహించారు. సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంధపాలకురాలు డి ధనమ్మ, వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు సర్విశెట్టి సుబ్బరామయ్య, విశ్రాంత బ్యాంక్ మేనేజర్ జి హరిప్రసాద్, పవని భానుచంద్ర మూర్తి, భావ నారాయణ, అందే కనక లింగేశ్వరరావు, రవీంద్ర బాబు పాల్గొన్నారు.

చీరాలలో పటేల్‌కు నివాళి అర్పిస్తున్న లైబ్రేరియన్ ధనమ్మ

ఖాదీ వస్త్రాలను ధరించండి

ప్రజాశక్తి - బాపట్ల

చేనేతను ప్రోత్సహించేందుకు ఖాదీ వస్త్రాలనే ధరించాలనే లక్ష్యంతో పాఠశాల స్థాయి విద్యార్థుల్లో ఖాదీ వస్త్రాల పట్ల అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామని డీఈఒ రామారావు తెలిపారు. ఖాదీ మహోత్సవంలో భాగంగా జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. 6నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒకటవ కేటగిరి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2వ కేటగిరిగా నిర్వహించినట్లు తెలిపారు. క్యాటగిరి ఒకటిలో జె.పంగులూరు జెడ్‌పి హైస్కూలుకు చెందిన కొండమంజులూరు విద్యార్థి పి భవ్య శ్రీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. క్యాటగిరి 2లో గుళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి పి పుష్ప ప్రథమ స్థానం కైవశం చేసుకుందన్నారు. వక్తృత్వ పోటీల్లో కేటగిరీ 1లో జెపంగులూరు మండలం బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని యు ఖతీజ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. క్యాటగిరి 2లో గుళ్ళ పల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని బి లక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. పోటీల్లో విజేతలను డీఈవోతోపాటు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా

బహుమతి అందుకుంటున్న అద్దంకి విద్యార్థిని యశశ్విని

కార్యదర్శి బిఎస్ నారాయణభట్టు అభినందించారు.

అద్దంకి : ఖాది ప్రాధాన్యత తెలిపేందుకు ఖాదీ ఫర్నేషన్ ఖాదీ ఫర్ ఫ్యాషన్ స్లోగన్లతో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 2నుండి 30వరకు ఆన్‌లైన్ క్విజ్ నిర్వహిస్తున్నట్లు చక్రాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కెవి శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు సర్టిఫికెట్లను పొందారని తెలిపారు. అద్దంకి ఎంఆర్‌సి నందు పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని వంకాయలపాటి యశస్విని ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. వకృత్వ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జొన్నలగడ్డ లలిత ప్రథమ స్థానం పొందారని అన్నారు. జిల్లా స్థాయిలో పోటీలకు ఎంపికైన వీరిద్దరితోపాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఎస్‌కె సంశుద్ధిన్, ఉపాధ్యాయులను అభినందించారు.

పంగులూరు : ఖాది మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలో మండలంలోని కొండ మంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ ప్రథమ స్థానం సాధించారు. జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు బాపట్ల ఏబీఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ విద్యార్థినిని జిల్లా సైన్స్ అధికారి సాదిక్ అభినందించి ప్రశంసా పత్రం, రూ.5వేల నగదు బహుమతిని అందజేశారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన భవ్యశ్రీని హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ వెంకట్రావు, జంపాని రవిబాబు అభినందించారు.

ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని భవ్యశ్రీ

ఇందిరమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ 39వ వర్ధంతి నిర్వహించారు. పట్టణంలోని సూర్యలంక రహదారిలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి మహిళ ప్రధానిగా ప్రజా రంజకమైన పాలన ఇందిరా గాంధీ చేశారని అన్నారు. ఓ పక్క దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేసి దేశానికి ఎన్నో సేవలను అందించారని పేర్కొన్నారు. రోటి, కపడ, మాకన్ లాంటి మంచి సంకల్పాలతో పేద, బడుగు, బలహీన వర్గాలకు వెన్నంటి ఉంటూ వారి అభ్యున్నతకు కృషి చేశారని అన్నారు. ఆ రోజుల్లోనే ఇందిరమ్మ ఇల్లు అనే మహోన్నతమైన పథకాన్ని ఏర్పాటు చేసి ప్రతి పేదవాడికి గృహాన్ని కల్పించిన నాయకురాలని అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తులు అందరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్‌విఆర్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దోనీపూడి దేవరాజు, నక్కల రాంబాబు, బక్కా రోశయ్య, దండు రేణుక పాల్గొన్నారు.

ఇందిరమ్మకు నివాళి అర్పిస్తున్న నేతలు

రాజకీయ పార్టీల సమావేశం

ప్రజాశక్తి -భట్టిప్రోలు (వేమూ రు)

నియోజకవర్గ కేంద్రం వేమూరు తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సీఈఒ మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలను విడుదల చేసిందని అనినారు. అన్ని పార్టీల నాయకులు ఆ ఓటర్ లిస్టులను పరిశీలించుకుని ఓట్ల తొలగింపులు ఉంటే సంబంధిత బిఎల్‌ఓలకు తెలపాలని అన్నారు. అలాగే నూతన ఓట్లకు దరఖాస్తు చేసుకొని ఓటు పొందే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో తహశీల్దారు నాగరాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో జెడ్‌పి సిఇఒ

తీరప్రాంత రక్షణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మత్స్యసాగు బడిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వేటపాలెం

సముద్ర మార్గాన అనుమానస్పద వ్యక్తులు పట్ల జాగ్రత్త వహించాలని ఏఎస్ఐ ఏ సుబ్బారావు అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలోని కటారివారిపాలెంలో మత్స్యసాగు బడి అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. కోస్టల్ సెక్యూరిటీలో భాగంగా కొత్తపట్నం మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ సంయుక్తంగా కలిసి బోటు రిజిస్ట్రేషన్, ఆయిల్ కార్డ్ సబ్సిడీ, వేట సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, మత్స్యకార గుర్తింపు పత్రాల ప్రాముఖ్యత, ఆవశ్యకత వివరించారు. సముద్ర మార్గాన అనుమానాస్పదంగా ఎవరైనా తెలియని వ్యక్తులు, బోట్లు మన తీరప్రాంత సరి హద్దులు ద్వారా వస్తే తెలపాలని కోరారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కె సురేంద్ర, హోంగార్డ్ వి పోతురాజు, మత్స్య సహాయకులు ఈ దామోదర్, సాగర మిత్ర పి అన్నపూర్ణ, బోటు యజమానులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ (ఎస్జిఎఫ్) అథ్లెటిక్స్ సెలక్షన్స్ గుంటూరులోని బిఆర్ స్టేడియం నందు నిర్వహించారు. అండర్-14, అండర్-17 పోటీలలో మండలంలోని ముత్తుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి నాగ దివ్య, అండర్-14 విభాగంలో 400-600 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచింది. త్వరలో జరుగుబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఆమె ఎంపికయ్యారు. మంగళవారం ఆమెను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వనజాక్షి, విద్యా కమిటీ చైర్మన్ జి శ్రీనివాసరెడ్డి, పిఇటి బి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - కారంచేడు

మండల పరిషత్తు ఇంచార్జి ఎంపీడీఒగా పి లక్ష్మీనారాయణ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు పనిచేసిన ఎంపీడీఒ విజయలక్ష్మి ఉద్యోగన్నతితో బదిలీపై వెళ్లడంతో లక్ష్మీనారాయణకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో కార్యదర్శుల సమావేశంలో కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా తీసుకోని వచ్చిన గ్రామ దర్శిని కార్యక్రమంపై కార్యదర్శులతో చర్చించారు. ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ రాజాదెబోరా

నేడు 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - వేటపాలెం

జగనన్నకు చేబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం నేడు జరుగుతుందని ఎస్సీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ జె రాజాదేబోరా తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయల సిబ్బందితో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. నేడు మండల కార్యాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం 2గంటలకు జగనన్నకు చేబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

బాపట్లలో ఆనందం వ్యక్తం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

చంద్రబాబు విడుదల తెలుగుజాతికి ఓ పండుగని టీడీపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చంద్రబాబును విడుదల చేస్తూ హైకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బాబు కేసులో న్యాయమే గెలుస్తుందని అన్నారు. బెయిల్ మంజూరులో జాప్యం జరిగినా న్యాయం తమ వైపు ఉందని అన్నారు. చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసులు పెట్టారని అన్నారు. నిన్న కూడా మద్యం కంపెనీలపై ఒక కేసు పెట్టారని గుర్తు చేశారు. మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు దోచుకుని తాడేపల్లి ప్యాలెస్‌లో దాచాడని అన్నారు. రోడ్డు లేని ఇన్నర్ రింగ్ రోడ్డుపై ఒక కేసు పెట్టారని అన్నారు.

కొల్లూరు : టిడిపి కార్యకర్తలు శాంతి, విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుండి బస్టాండ్, పోలీస్ స్టేషన్ సెంటర్ మీదుగా వీధులు తిరుగుతూ టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ మాట్లాడారు. ఏ తప్పు చేయని చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి 52 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉంచారని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు

పంగులూరు : చంద్రబాబు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా మండలంలోని జాగర్లమూడి వారి పాలెంలో మంగళవారం రాత్రి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో జాగర్లమూడి పూర్ణచంద్రరావు, జాగర్లమూడి కోటేశ్వరరావు, ఉప్పుటూరి హనుమంతరావు, కేతినేని మల్లేశ్వరరావు, జాగర్లమూడి ప్రసాదరావు, జాగర్లమూడి చిరంజీవి, ధూళిపాల స్వాములు, దూళిపాల పార్వతి, గడ్డం కృష్ణమూర్తి, గడ్డం సాయికృష్ణ, వీరమాచి ఆదినారాయణ, అంజయ్య, జాగర్లమూడి విజయ్, గడ్డం తులసమ్మ, ధూళిపాల సుబ్బారావు, ధూళిపాల రాముడు, జరుగుల స్వాతి, జరుగుల సుబ్బారావు, చెరుకూరి సుబ్బారావు, గొట్టిపాటి రంగనాయకులు పాల్గొన్నారు. మండలంలోని ముప్పవరంలో టిడిపి మాజీ అధ్యక్షులు కుక్క పల్లి ఏడుకొండలు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లంనేని బ్రహ్మనం దస్వామి, గరిమిడి జగన్ మోహనరావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పుష్పరాజు, కొండమూరు అధ్యక్షులు శివ నాగేశ్వరరావు, జాగర్లమూడి పూర్ణచంద్రరావు, గరిమిడి రాఘవ, ఉదయగిరి నాగేశ్వరరావు, డేవిడ్, మరియదాసు, మాజీ ఎంపీటీసీ వలపర్ల భాస్కరరావు, ఉదయగిరి శంకర్, తాతాబ్రహ్మం, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : చంద్రబాబు బెయిల్‌పై విడుదల కావడంతో టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, ఎడ్ల జయసిరరావు, ఆతిన బసవ పున్నయ్య, సిరాజ్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు, గన్నవరం, యద్దనపూడి, అనంతవరం, చింతపల్లిపాడు గ్రామాలలో మంగళవారం రాత్రి చంద్రబాబు బెయిల్‌పై జైల్ నుండి విడుదలైన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు.

ముండ్లమూరు : రాజమండ్రి సెంట్రల్ జైలులో జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న చంద్రబాబుకు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణా సంచా పేల్చారు. కార్యక్రమంలో పసుపుగళ్ళు మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గంగినేని శేషగిరి, మేదరమెట్ల కొండలరావు, వీరపనేని వీరనారాయణ, కుమ్మిత పేరిరెడ్డి, తాతపూడి తెల్లయ్య, గోపనబోయిన శ్రీను పాల్గొన్నారు.

పర్చూరు : చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయడం పట్ల స్థానిక బొమ్మల సెంటర్లో టిడిపి కార్యకర్తలు మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు చంద్రబాబు చిత్రాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బొమ్మల్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎం షంశుద్దీను, ఏవి కృష్ణ, మానవ హరిబాబు, కొండ్రగంటి శివనాగేశ్వరరావు, శోభన్, కోడూరి శేష బ్రహ్మాచారి, దూలిపల్లి వెంకటస్వామి, శ్రీనివాసరావు, ఎం హరిప్రసాద్, దాసి కిరణ్, జి శ్రీనివాసరావు, బి ఆంజనేయులు, ఏ నరేంద్ర, ఎన్ రంగయ్య చౌదరి, భాష పాల్గొన్నారు.

రేపల్లె : చంద్రబాబుకి ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో టిడిపి శ్రేణులు సంబరాల్లో మునిగి పోయారు. కార్యక్రమంలో జీవి నాగేశ్వరరావు, జీవి రామారావు, పంతాన్ని మురళీధరరావు, కమతం శివ, ధర్మ తేజ, రవి పాల్గొన్నారు.

చీరాల గడియార స్థంభం సెంటర్లో ఎంఎం కొండయ్య

జాగర్లమూడిలో టిడిపి కార్యకర్తల సంభరాలు

కారంచేడు : చంద్రబాబుకు బెయిల్ రావడంతో టిడిపి కార్యకర్తలు సంబరాలు చేశారు. ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో బెయిల్‌ను స్వాగతిస్తూ సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాలుస్తూ గ్రామంలోని ప్రజలందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, పాతూరి ఆదిలక్ష్మి, పోతిని వెంకటేశ్వర్లు, అంబటి సుబ్బారావు, బోడావుల గన్ను, బోడావుల శీను, హనుమంతరావు, కాలేషవలి, బోయిన శ్రీను, యార్లగడ్డ సునీతా, పద్మా, సుబ్బయ్య, కొల్లా భాస్కర్, సుబ్బులు, ఉమా, సరసా, యార్లగడ్డ సాయి కృష్ణ, వెంకటేష్, పేర్ని ఆంజనేయులు, పోతూరి శివరాంలక్ష్మి, రాజ్యం, నాగా వీణ, జలయ్య, రవి పాల్గొన్నారు

బాపట్ల : చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుండి మంగళవారం విడుదల కావడంతో టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం వద్ద ఆనందోత్సవ సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు విడుదలతో ఆనందంతో చిందులు వేశారు. బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. కర్లపాలెం మండలం పెద్దగొల్లపాలెంకు చెందిన ఓ టిడిపి కార్యకర్త బాపట్లలో నోటితో సైకిల్ ఎత్తి తన అభిమానాన్ని చాటుకున్నారు. కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు చంద్రబాబుకు జేజేలు పలికారు. స్థానిక గడియార స్తంభం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాతా జయప్రకాష్ నారాయణ, గొలపల శ్రీనివాసరావు, దొప్పలపూడి రామ్మోహన్‌రావు, ముక్కామల శివ, ఏపూరి భూపతిరావు, భవనం బసివిరెడ్డి, నక్కల వెంకటస్వామి, పల్లం సరోజిని, మోదుగుల శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేటపాలెం : జగన్ దురాగతాలకు చమర గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. దేశాయిపేట నూలుమిల్లు సెంటర్, వేటపాలెం, పందిళ్ళపల్లి కూడళ్ళ వద్ద టిడిపి చైతన్య రథంపై నుండి మాట్లాడారు. మాట తప్పనన్న జగన్ 9సార్లు విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, 15ఏళ్లకుపైగా లిక్కర్‌పై లోన్లు తెచ్చుకుని మడం తిప్పేశారని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, భరత్, గజవల్లి శ్రీను, తేజ, రవి, ప్రహర్ష పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి -యద్దనపూడి

నూతన సచివాలయం ప్రారంభిస్తున్న ఆమంచి

మండలంలోని అనంతవరం గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం వైసిపి ఇన్‌ఛార్జి, చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అనంతవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడమే గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం నీరు – చెట్టు పేరుతో నియోజకవర్గంలోని చాలా చెరువులను 90శాతం వరకు నాశనం చేశారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాసబాబు, సూరవరపుపల్లి సర్పంచ్ సన్నెబోయిన వెంకటప్పయ్య, ఉప సర్పంచ్ వీరాంజనేయులు, ఎంపిడిఒ కృష్ణ కుమారి, డిఇ విభిషన్, ఎఇ సురేష్, యద్దనపూడి ఎస్ఐ నాగ శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, డిజిటల్ అసిస్టెంట్ శాంతి, వెల్ఫేర్ అసిస్టెంట్ అలేఖ్య, ఎపిఎం వెంకటరావు, సిసిలు మహేష్, జయరామిరెడ్డి, విఒఎలు విజయమ్మ, లక్ష్మి, రత్నకుమారి, నాయకులు కొత్తపల్లి వెంకట్రావు, మద్దినేని ప్రసాద్, బండారు పల్లిబాబు, దొండ బ్రహ్మానందం, వింజనంపాడు మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రావూరి వేణుబాబు, గోరంట్ల సాంబయ్య, గోరంట్ల పోతురాజు, వలేరు బాలకోటేశ్వరరావు, ఉప్పలపాటి అనిల్, అడపా సుధాకరరెడ్డి, వీరారెడ్డి, ముప్వల రాంబాబు, జడ్పిటిసి భర్త రామకృష్ణ, దూళిపాల వేణు, నాగేశ్వరరెడ్డి, చెరుకూరు సర్పంచ్ సుబ్బారావు, రత్నరాజు, బోదవాడ ఇసాక్, పూనూరు సర్పంచ్ మేక సుధాకర్ పాల్గొన్నారు.

గొట్టిపాటికి హారతులతో స్వాగతం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పిస్తున్న గొట్టిపాటి రవి

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఆధ్వర్యంలో సాగిన సైకిల్ యాత్ర 17వ రోజుకు చేరుకుంది. మండలంలోని ఏల్చూరు నుండి ప్రారం భమైన సైకిల్ యాత్ర అడవిపాలెం మీదుగా వెల్లలచెరువు ఎన్టీఆర్ విగ్రహం వరకు కొనసాగింది. మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. వెల్లలచెరువు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా వ్యవస్థలను అడ్డుపెట్టుకుని 53రోజులు నిర్బంధించారని అన్నారు. అయినా బెయిల్ వచ్చి నిజం గెలిచిందని అన్నారు. స్కిల్ కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న సిఐడి వాటిని నిరూపించలేక కట్టు కథలు చెబుతుందని అన్నారు. జగన్ పాలనలో గ్రామాల్లో కరువు తాండవిస్తుందన్నారు. పంచాయితీల్లో చెత్త ఎత్తేందుకు కూడా నిధులు లేవని అన్నారు. పంచాయితీ నిధులు దారిమళ్లించి సర్పంచులను నిర్వీర్యం చేశారని అన్నారు. సాగునీరు అందక పంటలన్నీ ఎండిపోతున్నాయని అన్నదాతలు అల్లాడి పోతున్నారని న్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తేలప్రోలు రమేష్, ధూపాటి ఏసోబు, గొట్టిపాటి చౌదరిబాబు, పసుపులేటి కోటేశ్వరరావు, కొనికి గోవిందమ్మ, కొనికి శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, నాగభోతు సుజాత, మోతాదు భాష, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యార్థిని బుర్ర గీతికశ్రీ

గుంటూరులో ఈనెల 30న జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలలో సూరేపల్లి విపి అండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని బుర్ర గీతికశ్రీ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాసశర్మ తెలిపారు. ఈమె రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎస్‌టిఎఫ్ఐ అండర్14 విభాగంలో డిస్కస్ త్రో ఈవెంట్లో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినితో పాటు పాఠశాల పిఇటి నాగేశ్వరరావును పాఠశాల అధ్యక్షులు వేపూరి చలమయ్య, కార్యదర్శి కృష్ణారావు, హెచ్ఎం శ్రీనివాస్ శర్మ అభినందించారు.

ఎఐటియుసి జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు, నేతలు

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కార్మికుల పక్షాన పోరాడిన ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని ఎఐటియుసి కార్యదర్శి బండారు శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర నాయకులు పి నాగాంజనేయులు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న లాలా లజపతిరాయ్ నాయకత్వంలో బొంబాయిలో ఏఐటియుసి ఆవిర్భించిందని అన్నారు. కార్యక్రమంలో గొట్టుముక్కల బాలాజీ, రమేష్, వి శ్రీనివాస రావు, అంకమ్మరావు, పి శ్రీకాంత్, గోపి, సాయి ఉన్నారు.

వాలంటీర్ నియామక పత్రం అందజేస్తున్న ఎంపిపి లలిత

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వివిధ గ్రామాల నుండి నూతనంగా నలుగురు వాలంటీర్లను ఎంపిక చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఎంపీపీ డివి లలిత కుమారి తెలిపారు. భట్టిప్రోలు నుండి అన్నపూర్ణ, అనిత, ఐలవరం నుండి శివన్నారాయణ, రాచూరు నుండి వెంకటేశ్వరరావు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, మండల ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ కౌతరపు పద్మావతి, ఎంపీడీఒ గుమ్మచంద్రశేఖర్, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ ఉన్నారు.



రాజీనామా సమర్పిస్తున్న సర్పంచి నాగరాజు

సర్పంచి రాజీనామా

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు సర్పంచి జమ్ముల నాగరాజు తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మండల పరిషత్ ఎఒ మంగతాయారుకు మంగళవారం అందజేశారు. అనారోగ్య సమస్యల వల్లే సర్పంచి పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

బిఎల్ఒలు నిబద్ధతతో పనిచేయాలి

ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటర్ల జాబితాలు, మార్పులు, చేర్పులపై బూత్ స్థాయి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు ఆదేశించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో మంగళవారం ఒంగోలు నియోజకవర్గానికి సంబందించిన 259 పోలింగ్ బూతులకు సంబదించిన బిఎల్ఒలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఆర్డీవో మాట్లాడుతూ నవంబర్ 4 5 తేదీలలో ప్రతి బిఎల్ఒ వారికి సంబందించిన పోలింగ్ స్టేషన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా ఉండాలని కోరారు. ఫారం 6, 7, 8, 6బిలకు సంబందించిన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఫారం 6బి ఆధార్ అనుసంధానానికి సంబందించి రాష్ట్రంలో 151 స్థానంలో ఉన్నామని, అనుసంధానం చెయ్యని వారి నుండి ఆధార్ లేక 16 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకోవాలన్నారు. ఒక డోర్ నెంబర్ లో 10 ఓట్లకు పైగా ఉంటే పరిశీలన చేయాలని, చనిపోయిన వారి ఓట్లను గుర్తించి తొలగించే లిస్టులో ఉంచాలన్నారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాలలో కొన్ని ఏళ్లుగా స్థిర నివాసం ఉంటూ ఓటు కలిగిన వారిని గుర్తించి ఫారం 7 ఇచ్చిన వారి నుండి కంప్లైంట్ 5 తీసుకోవాలన్నారు. బిఎల్ఏ నుంచి 30 వరకు వరకు తీసుకోవచ్చునని తెలిపారు,4,5 తేదీలలో బిఎల్ఒలు కూర్చొనే కాలేజిలు, స్కూల్స్, తెరవక పోయిన, సౌకర్యాలు లేకపోయినా తెలియజేయ్యాలని కోరారు, ఈ సమావేశంలో వైసీపీ దామరాజు క్రాంతికుమార్, టిడిపి ప్రతినిధి స్వరూప్, కాంగ్రెస్ నుంచి ఎస్కె రసూల్, బిజెపి నుంచి గుర్రం సత్యం, ఒంగోలు తాసిల్దార్ మురళి, కొత్తపట్నం, రమణారావు, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, బిఎల్ఒలు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు

సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పోలీస్ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి, హోమ్ మంత్రిగా పనిచేసి విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించారన్నారు. బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్ళిన తరువాత దేశ రక్షణ, సమగ్రత కోసం ఎనలేని కృషి చేశారని, అందుకే ఆయనకు ఉక్కుమనిషి అనే బిరుదు వచ్చిందని తెలిపారు. దేశ సమస్యలను తనదైన శైలిలో పరిష్కరించడంలో సఫలీకతం అయ్యాడన్నారు. రాజుల పాలనలో వున్న స్వతంత్ర్య రాజ్యాలను సైనిక చర్య ద్వారా భారత్ లో కలిపి ఐక్య భారత్ నిర్మాణానికి అలుపెరగని కషి చేసి సమగ్ర భారతదేశానికి తుది రూపు ఇచ్చారన్నారు. అందువలన అయన పుట్టిన రోజును రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అడిషినల్ ఎస్పీ పి.మహేష్ , ఏ.ఆర్ డి.ఎస్.పి - ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ మురళీకష్ణ , వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్ , హోంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్ , డీపీఓ సిబ్బంది ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ

పర్చూరులో పత్తి కొనుగోలు కేంద్రం

జాయింట్ కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పత్తి రైతుల కోసం బాపట్ల జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ ప్రకటించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. 2023-24 ఖరీఫ్ సీజన్ లో పత్తి కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు జరుగుతాయన్నారు. ఒక క్వింటా పత్తికి రూ.7,020ల కనీస మద్దతు ధరను నిర్ణయించిందన్నారు. మీడియం స్టేపుల్ పత్తి క్వింటా ధర రూ.6,620లు, లాంగ్ స్టేపుల్ పత్తి క్వింటా ధర రూ.7,020లుగా మద్దతు ధర నిర్ణయించినట్లు వివరించారు. పత్తి నాణ్యతను బట్టి ధర ఉంటుందన్నారు. పత్తి పంట సాగు చేసిన రైతులు నవంబర్ ఒకటో తేదీ నుంచి సమీపంలోని రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను ఆయన ప్రకటించారు. ఆధార్ కార్డులు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకంలోని ఒకటి, రెండు పేజీల నకళ్ళు, రైతు కుటుంబ సభ్యులైతే రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకొని వెళ్లి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు రమేష్‌బాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి...

అధికార పార్టీ కౌన్సిలర్ల డుమ్మా..

- హాజరుకాని వారిలో ఎక్కువమంది వాళ్లే..! - కోరం లేక.. గంటల తరబడి ఆలస్యం..

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణపై అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు పలువురు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా నిర్వహించే కౌన్సిల్ సమావేశంలో అధికార పార్టీ కౌన్సిర్లలో అత్యధికంగా డుమ్మా కొడుతుండటం గమనార్హం. ఏ పనీ జరగనప్పుడు కౌన్సిల్ వరకు ఎందుకని కౌన్సిల్ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిసింది. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ మాత్రం కొందరిపై వివక్ష చూపుతున్నారని ఆరోపణలు స్వపక్ష కౌన్సిలర్లే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో కోరం లేక గంటల తరబడీ సమావేశాన్ని వాయిదా వేసుకుంటూ 34వ కౌన్సిల్ సమావేశం వరకు నెట్టుకొచ్చారు. కొన్ని సమావేశాలు ప్రతిపక్ష కౌన్సిలర్ల రాకతో కోరం అయ్యిందంటే అధికార పార్టీ కౌన్సిలర్లలో వ్యతిరేకత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

తాజాగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశానికీ మున్సిపల్ కౌన్సిలర్లు సకాలంలో హాజరు కాలేదు. 5:30 గంటల సమయం దాటినా కౌన్సిలర్లు రాకపోవడంతో చైర్మన్ ఛాంబర్ నుంచి ఫోన్‌లు చేసి రావాలని కోరడంతో కొందరు రావడం జరిగింది. టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య, 34వ వార్డు కౌన్సిలర్ కోలా భవానిలు చాలా సమయం వరకు వేచిచూసి ఇంటికి వెళ్లిపోయారు. సాయంత్రం ఆరు గంటలైనా కౌన్సిల్ కోరం కాలేదు. ఆ తరువాత చైర్మన్‌తో కలిపి 12 మంది కౌన్సిలర్లు బలవంతంగా హాజరు కావడంతో సమావేశం చైర్మన్ చిర్లంచెర్ల అధ్యక్షతన ప్రారంభమైంది.

ఈ సమావేశంలో అధికార పార్టీకి చెందిన 19వ వార్డు కౌన్సిలర్ కొట్టే రామలక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్‌గా ఎన్నికై మూడు సంవత్సరాలు కావస్తోందన్నారు. చిన్న పని కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారీ అది చేస్తాం... ఇది చేస్తామని కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించకుండా చేశారన్నారు. చిన్న చిన్న పనుల కోసం తాము సొంత నిధులు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ విధంగా తమ వార్డును పట్టించుకోకపోవడం సరికాదన్నారు. చైర్మన్ చిర్లంచెర్ల సమాధానం ఇస్తూ... టెండర్లు పిలిచాం... కాలువలు, రోడ్లు నిర్మిస్తామని చెప్పడం జరిగింది. 24వ వార్డు కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ గాంధీబజారులో మున్సిపల్ పాఠశాల నిరుపయోగంగా ఉందన్నారు. రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలతో అక్కడి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. ఆ పాఠశాల శిథిలావస్థలో ఉందని, దాని స్థానంలో షెడ్లు నిర్మించినా మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని, అక్కడి ప్రజలను అసాంఘిక శక్తుల నుంచి కాపాడిన వారమవుతామని సూచించారు. చైర్మన్ బాలమురళీక్రిష్ణ ఆ విధంగా ఆ పాఠశాల సముదాయాన్ని వ్యాపార సముదాయంగా మార్చేందుకు అంగీకరించారు. మరో కౌన్సిలర్ షేక్ చిన్నషెక్షావలి సమస్యలపై ప్రస్తావించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా ఖాశిం, పలువురు కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, మేనేజర్ శ్రీనివాసన్, టిపిఎస్ కె.శ్రీనివాసులు, ఏఇ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల

ఇంటింటికీ సురక్షిత తాగునీరు

- అధికారులు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలి - కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటికీ సురక్షిత త్రాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమీక్ష నిర్వహించారు. జలజీవన్ మిషన్ పనులలో పురోగతి సాధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాకు 1,403 పనులు జలజీవన్ మిషన్ కింద మంజూరయ్యాయన్నారు. గ్రౌండింగ్ అయిన 338 పనులు టెండర్ల దశ దాటి పురోగతిలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన 1,065 పనులకు టెండర్లు దశ పూర్తికాకపోవడంపై కలెక్టర్ ఆరాతీశారు. జలజీవన్ మిషన్ కింద రూ. 470 కోట్లు నిధులు సిద్ధంగా ఉన్నప్పటికీ పనులు జరుగకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రస్తుతం గ్రౌండింగ్ అయిన రూ.47.62 కోట్ల విలువైన 338 పనులలో 10 పనులు నేటికి ప్రారంభించకపోవడంపై అసంతప్తి వ్యక్తంచేశారు. ఇప్పటివరకు రూ. 17.11 కోట్ల విలువైన పనులు పూర్తికాగా, రూ.16.42 కోట్ల విలువైన పనులకే బిల్లులు ఇచ్చారన్నారు. క్షేత్రస్థాయిలో పనులు చేయకుండా ఇంజినీరింగ్ అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.

జిల్లా అధికారుల పరిధిలో ఉన్న పనులను కూడా ప్రారంభించకపోవడంపై కలెక్టర్ రంజిత్ బాషా తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. జిల్లా వ్యాప్తంగా మంజూరైన పనులలో 156 పనులు రూ 5 లక్షల లోపు విలువైనవన్నారు. నామినేషన్ పద్ధతిలో చేపట్టడానికి అనుమతులు, అవకాశం ఉన్నప్పటికీ పనులు ఎందుకు చేయలేదని అధికారులను మందలించారు. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పనులకు అనుమతి జిల్లా అధికారులకే ఉందన్నారు. అలాంటివి 256 పనులు ఎందుకు మొదలు పెట్టలేదని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలన్నారు. పుష్కలంగా నిధులు ఉన్నప్పటికి పనిచేయకపోవడం, పురోగతి సాధించకపోవడం ఏమిటని తీవ్ర అసంతప్తి వ్యక్తంచేశారు. అధికారికంగా అనుమతిలిచ్చి, నిధులున్నప్పటికీ గుత్తేదారులు పనిచేయడం లేదని చెప్పడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారులు పనిచేయకుండా సాకులు చెప్పడం మానాలని సున్నితంగా మందలించారు. ఇంటింటికి సురక్షిత నీరు సరఫరా చేయడమే లక్ష్యంతో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని కలెక్టర్ చెప్పారు. అధికారికంగా 17,451 గహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 1,574 కనెక్షన్లు మాత్రమే ఇవ్వడం ఏమిటని అధికారులను కలెక్టర్ నిలదీశారు. కొళాయి కనెక్షన్లు వేగంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలోని పక్కాగహాలకు కొళాయి కనెక్షన్లు ఇవ్వడంలో అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. మండలాలవారీగా పనుల పురోగతిపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. వేసవికి ముందుగానే ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చి ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ మార్గనిర్ధేశం చేశారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు టెండర్లు పిలిచామని ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. మరికొన్ని పనులకు సాంకేతిక కారణాల దష్ట్యా ఉన్నతాధికారుల నుంచి అనుమతి రాకపోవడంతో టెండర్ల దశ ముందుకు సాగలేదని వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కమ్యూనిటి కాంట్రాక్ట్ విధానంలో పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని కలెక్టర్ కు తెలిపారు. సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఇ. సి.హెచ్. విద్యాసాగర్, డి.ఇ.లు, ఏ.ఇ.లు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా